# బలగం TV

BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ సోమవారం, 20 ఏప్రిల్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## తెలంగాణ జాగృతిలోకి చేరికలు



## హైదరాబాద్‌లో వడగండ్ల వాన ..



### వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ

**హైదరాబాద్, ఏప్రిల్ 19:** హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లపడింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వడగండ్ల వర్షం కురుస్తోంది. కుత్బుల్లాపూర్ పరిసరాల్లో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతోంది. సికింద్రాబాద్ బోయిన్ పల్లి పరిసర ప్రాంతాలలో వడగళ్ల వర్షం కురిసింది. బోయిన్ పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, పారడైజ్, మారేడుపల్లి తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్లోని వివిధ ప్రాంతాల్లో వడగండ్ల వాన కురుస్తోంది.కూకట్‌పల్లి, మూసాపేట్, జేఎన్‌టీయూ , నిజాంపేట్, కేపీహెచ్‌బీకాలనీ, ప్రగతి నగర్ బాచుపల్లి తదితర ప్రాంతాల్లో సాయంత్రం అకస్మాత్తుగా వడగళ్ల వాన కురిసింది. వేడి వాతావరణం కొనసాగుతున్న సమయంలో ఒక్కసారిగా గాలివానతో పాటు వడగళ్ల వర్షం మిగతా 3లో..

## ఒప్పందం చేసుకోకుంటే
# భారీ దాడులు

- ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** ఒక వైపు దౌత్య చర్చలు.. మరో వైపు బలప్రయోగం ముప్పు.. పశ్చిమాసియా సంక్షోభానికి తెరదించేం దుకు రెండో విడత చర్చలకు సోమవారం సాయంత్రం పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌కు తమ ప్రతినిధులు చేరుకుంటారని వెల్లడిస్తూనే మరో వైపు ఇరాన్ మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. 'నా ప్రతినిధులు చర్చల కోసం పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌కు వెళ్తున్నారు. వారు సోమవారం సాయంత్రం అక్కడ ఉంటారు' అని ఆయన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. తాను న్యాయమైనదిగా మిగతా 3లో..

## ఉక్రెయిన్‌లో
# దుండగుడి కాల్పులు..

### ఆరుగురు మృతి..
### పలువురికి గాయాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 19:** ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో జరిగిన కాల్పుల ఘటనలో ఆరుగురు మరణించారు. మరికొందరు గాయపడ్డారు. ఈ ఘటనపై ఉక్రెయిన్ ప్రెసిడెంట్ జెలెన్‌స్కీ స్పందించారు. నిందితుడిని పోలీసులు కాల్చి చంపినట్లు వెల్లడించారు. ఈ ఘటన శనివారం జరిగింది. చేతిలో గన్ కలిగిన ఒక దుండగుడు కీవ్‌లోని వీధుల్లో సాధారణ పౌరులపైకి కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల కారణంగా రక్తస్రావం జరిగి ఆరుగురు మరణించారు.మరో 10 మంది వరకు గాయపడ్డారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని, నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. కానీ, దుండగుడు అక్కడివారిలో నలుగురిని బంధీలుగా తీసుకున్నాడు. స్థానిక సూపర్ మార్కెట్‌లోకి వెళ్లి, బంధీలను అడ్డం పెట్టుకుని తనను తాను రక్షించుకునే మిగతా 3లో..

## సర్కార్‌వన్నీ బోగస్ మాటలే..



- రైతు రుణమాఫీపై బుకాయిస్తున్నది
- మంత్రి తుమ్మల మండలంలో రుణమాఫీ నిరూపిస్తే రాజీనామా: హరీశ్‌రావు
- ఏపీకి మేలు కోసం ప్రాజెక్టుల పడావు
- వడ్లు, మక్కలు కొనే దిక్కులేదు
- ఖమ్మం ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్‌రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 19:** రాష్ట్రంలో రైతు రుణమాఫీ పూర్తిగా అమలైందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు నిరూపిస్తే తక్షణం రాజీనామా చేస్తానని, ఇందుకు మంత్రి సిద్ధమా? అని బీఆర్‌ఎస్‌ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు సవాల్ విసిరారు. తుమ్మల ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని ఏ గ్రామంలోనైనా క్షేత్రస్థాయి పరిశీలనకు సిద్ధమని, 100 శాతం రైతు రుణమాఫీ పూర్తయిందని నిరూపిస్తే తక్షణం రాజీనామా చేస్తానని, ఇదే విషయంపై తుమ్మల సిద్దిపేటకు మిగతా 3లో..

## అన్నదాతల అరిగోస పట్టదా..



- రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఫైర్
- చంద్రధనలో పంటల పరిశీలన మిగతా 3లో..

# రైతు బీమాకు మంగళం

- సాయం కోసం రెండున్న రేండ్లుగా ఎదురుచూపులు
- పథకాన్ని నీరుగారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- బీఆర్‌ఎస్ హయాంలో వారంలోనే ఖాతాలోకి
- ఇప్పుడు నెలలు గడుస్తున్నా కానరాని పరిహారం
- రేవంత్ సర్కార్‌పై రైతు కుటుంబాల అసంతృప్తి
- వికారాబాద్ జిల్లాలో 203 కుటుంబాల వెత
- క్షేత్రస్థాయిలో అధికారులను నిలదీస్తున్న వైనం
- రైతు బీమా పథకంపై కొరవడిన పర్యవేక్షణ



**హైదరాబాద్, ఏప్రిల్ 19:** అందరికీ అన్నం పెట్టే రైతన్న కుటుంబానికి భరోసా కల్పించేందుకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుబీమా అమలు చేయగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ పథకాన్ని నీరుగారుస్తున్నది. ఏదైనా కారణంతో రైతు చనిపోతే ఆ కుటుంబానికి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేందుకు కేసీఆర్ సర్కార్ రైతు బీమా అందించింది. వారంలోనే బాధిత కుటుంబం ఖాతాలో రూ.5 లక్షల బీమా సాయం జమచేసి అండగా నిలిచింది. కానీ రేవంత్ సర్కార్‌లో రైతుబీమా కోసం బాధిత కుటుంబం నెలల తరబడి ఎదురుచూడాల్సిన దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. సాయం అందక ఆవేదనతో పలు చోట్ల బాధిత కుటుంబాలు అధికారులను నిలదీస్తున్నాయి. కాంగ్రెస్ అధికారం చేపట్టిన నాటి నుంచి రైతు బీమా సాయం అందడంలో చాలా ఆలస్యమవుతున్నది. బీఆర్‌ఎస్ హయాంలో ఎవరైనా రైతు ఏదేని కారణంతో చనిపోతే మరుసటి రోజే ఏఈవోలు గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ వివరాలను సేకరించి రెండు, మూడు రోజుల్లో మరణ ధ్రువీకరణ పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి జారీచేసేలా చర్యలు చేపట్టేవారునామినీ వివరాలను కూడా వెంటనే మిగతా 4లో..

## సభలను హోరెత్తించిన 'తెలంగాణ సత్తెమ్మ' ఇక లేరు

- మృత్యువుతో పోరాడి.. పుత్రశోకంతో అలిసి.. అనంతలోకాలకు వెళ్లిన ఉద్యమమ్మ..
- ఉద్యమ ప్రస్థానంలో చెరగని ముద్ర..కేటీఆర్‌పై అంతులేని మమకారం.. మిగతా 2లో..

## ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

- ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక.. అవమానం భరించలేక..
- రోడ్డు ప్రమాదంలో గాయపడి కొన్ని రోజులుగా గైర్హాజరు
- అటెండెన్స్ లేదని హాల్ టికెట్ ఇవ్వని కాలేజీ యాజమాన్యం
- మనస్తాపంతో ప్రణీత్ ఆత్మహత్య

హయత్‌నగర్‌లో ఘటన



**హైదరాబాద్, ఏప్రిల్ 19:** సర్కార్‌పై ఎంతో భరోసాతో ఉన్నత చదువులు చదువుకోవాలనుకున్న ఆ యువకుడి కలలు కల్లలయ్యాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక.. సొంతంగా ఫీజు కట్టే స్థోమత లేక.. కాలేజీలో ఎదురైన అవమానం భరించలేక ఇంజినీరింగ్ విద్యార్థి బలన్మరణానికి పాల్పడటం రాష్ట్రంలో కలకలం రేపింది.

## రేవంత్ అండతో రెవెన్యూ మంత్రి భూకబ్జాలు

- భూబాధితులకు అండగా ఉంటా : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి భరోసా
- రైతులతో కలిసి ఆక్రమిత భూముల పరిశీలన
- భారీగా మోహరించిన పోలీసులు



**హైదరాబాద్, ఏప్రిల్ 19:** ముఖ్యమంత్రి అండతో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రెచ్చిపోయి ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నాడని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి విరుచుకుపడ్డారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని నాదర్‌గుల్ ప్రాంతంలోని సర్వేనంబర్ 613లో

## మద్దతు ధర ప్రకటనలకే కేంద్రం పరిమితం

### మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



**హైదరాబాద్, ఏప్రిల్ 19:** పంటల మద్దతు ధర విషయంలో కేంద్రం ప్రకటనలకే పరిమితమైందని, కొనుగోళ్లలో పరిమితులు విధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నదని రాష్ట వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్న శనగ, పొద్దుతిరుగుడు, మిగతా 3లో..

## మండుటెండలోనూ మక్క రైతు ఆందోళన..

- మూడు వారాలుగా ముప్పుతిప్పలు
- సర్కార్ పంట కొనకపోవడంపై ఆగ్రహం
- వరంగల్ జిల్లా నెక్కొండ, నల్లబెల్లిలో రాస్తారోకో
- నాగర్‌కర్నూల్ జిల్లా రంగాపూర్‌లో బైఠాయింపు



**హైదరాబాద్, ఏప్రిల్ 19:** మక్కలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు పలుచోట్ల ఆందోళనకు దిగారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మార్క్‌ఫెడ్ సంస్థ నిర్లక్ష్యం కారణంగా తాము ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే బస్తాలిచ్చి కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం వరంగల్ జిల్లా నెక్కొండ వ్యవసాయ మార్కెట్‌కు ఎదురుగా నెక్కొండ-నర్సంపేట ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో చేపట్టారు. ఎస్సై మహేందర్ వచ్చి సముదాయించినా మిగతా 3లో..

## ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి



**హైదరాబాద్, ఏప్రిల్ 19:** పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటు చేసుకుంది. వేసవి సెలవులు వచ్చిన తొలిరోజే ఇద్దరి విద్యార్థులు ఈతకు వెళ్లి మృత్యువాత పడ్డారు. డబిల్‌పూర్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు ఆదివారం మధ్యాహ్నం సరదాగా ఈత కొట్టేందుకు గ్రామ పరిధిలోని ఇస్కాన్ టెంపుల్ సమీపంలో ఉన్న గుంతలో ఉన్న నీటిలో ఈత కొట్టేందుకు దిగారు.నలుగురిలో ఇద్దరు లోతులోకి వెళ్లి నీట మునిగి మృతి చెందారు. మృతి చెందిన వారిలో 9వ తరగతి చదువుతున్న ఉమన్(14), ఏడవ తరగతి చదువుతున్న ఇర్ఫాన్(12)గా గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీయించారు.

## కేసీఆర్ బయటకు వస్తుంటే కాంగ్రెస్‌లో వణుకు..

- తలసాని శ్రీనివాస్‌యాదవ్
- జగిత్యాల సభ పెడ్తుంటే రైతుభరోసా ఇస్తామంటున్నరు
- ఒక్క ప్రాజెక్టు కట్టకుండానే మూడు లక్షల కోట్లు అప్పా?
- నేటి ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి
- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పిలుపు



**హైదరాబాద్, ఏప్రిల్ 19:** కేసీఆర్ ఫాంహౌస్‌లో ఉంటారని పదే పదే విమర్శించే కాంగ్రెస్ నాయకులకు.. ఇ ప్పుడు కేసీఆర్ బయటకు వస్తుంటే వణుకు పుడుతున్నదని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎద్దేవా చేశారు. ఆదివారం ఆ యన కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. అనంతరం జగిత్యాలకు వెళ్లి ఎమ్మెల్సీ ఎల్ రమణ తో కలిసి మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కలిశారు.ఆ తరువాత జగిత్యాల సభ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. కేసీఆర్ బయటకు వస్తున్నారనే సీఎం రేవంత్‌రెడ్డి మేడిగడ్డ సందర్శన పేరుతో డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పరిపాలన దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని అన్నారు.కేసీఆర్ ప్రజల్లోకి వస్తుండటంతో అధికార పార్టీ కొత్త హామీలు ఇస్తున్నదని ఎద్దేవా చేశారు. జగిత్యాల సభతో కేసీఆర్ బయటికి వస్తున్నాడని భయం పుట్టి.. రేపో, ఎల్లుండో మిగతా 3లో..

balagamtv100@gmail.com

# కాటారం బహిరంగ సభను విజయవంతం చేయండి

● యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు వీకేర్



బలగం, టీవీ ఇల్లంతకుంట
కాటారం మండలంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజి అధ్యక్షుడు వినయ్ కుమార్ కోరారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, అసెంబ్లీ వ్యవహారల శాఖ మంత్రి వర్యులు దుద్ధిల్ల శ్రీధర్ బాబు ఇతర మంత్రులతో కలిసి మంథని నియోజకవర్గంలోని మేడిగడ్డ, కాళేశ్వరంలో పర్యటించి అనంతరం కాటారం మండలం నస్తూరిపల్లిలో రైతు సోదరుల కోసం నిర్వహించనున్న కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి "రెండో విడత" రైతు భరోసా నిధుల్ని విడుదల చేస్తారని కాటారంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ కోరారు. ఇల్లంతకుంట మండలం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, యువకులు పెద్దసంఖ్యలో తరలి వచ్చిసభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్



బలగం,టీవీ ఇల్లంతకుంట
ఇల్లంతకుంట మండలంలోని ముస్కాన్ పేట గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వాదం గావించి తీర్థప్రసా దాలుతో పాటు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి , పత్తికుంటపల్లె సర్పంచ్ జుట్టు శేఖర్ , యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ , మాజీ సర్పంచ్ చింతలపల్లి రవీందర్ రెడ్డి ,యువ నాయకులు తిప్పరపు వంశీ ,సోషల్ మీడియా అధ్యక్షులు కాసుపాక రమేష్ ,బోడ భూపతిరెడ్డి ,మల్ల రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు



● బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:
మహిళా సాధికారత అనేది కాంగ్రెస్‌కు కేవలం ఒక ఎన్నికల నినాదం మాత్రమే అని, మహిళా సాధికారత గురించి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీకి, ఆ విషయంలో ఏమాత్రం చిత్తశుద్ధి లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు.నివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేం ద్రంలోని బీజేపీ ఆఫీస్‌లోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గోపి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది మంది మహిళలు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తుంటే, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లోని బీజేపీ ప్రభు త్వం ఆ కలను నిజం చేసేందుకు బిల్లు ప్రవేశపెట్టిం దని, అయితే,ఈచారిత్రాత్మక నిర్ణయాన్ని అభినం దించాల్సిందిపోయి, కాంగ్రెస్ పార్టీ కుంటిసాకులతో అడ్డుతగలడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కేవలం ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ వంటి అగ్రనేతలకే రాజకీయ అవకాశాలు రావాలనేది ఆ పార్టీ అంతర్గత అజెండాఅని ఆరోపించారు.సామాన్య కుటుంబాల నుంచి వచ్చే మహిళలు పార్ల మెంటుకు, అసెంబ్లీకి వెళ్లడం కాంగ్రెస్ నాయక త్వానికి ఇష్టం లేదని, అందుకే ఈ బిల్లుపై పరోక్షం గా విషం చిమ్ముతున్నారని అన్నారు. అటు సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, ఇటు కాంగ్రెస్ ప్రతినిధి ఆది శ్రీనివాస్ ఇద్దరూ మహిళా బిల్లు విషయంలో తమ వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారనిన్నారు.. మహిళలకు రిజర్వేషన్లు వస్తే తమ ఉనికి ఎక్కడ దెబ్బతింటుందోనన్న భయంతోనే బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు అడ్డంకులు సృష్టిస్తు న్నారని అన్నారు.. మహిళా వ్యతిరేక వైఖరి అవలం బిస్తున్న ఈ పార్టీలకు రానున్న రోజుల్లో మహిళలే తగిన బుద్ధి చెబుతారని, వారి రాజకీయ భవిష్యత్తును మహిళలే బొంద పెడ తారని హెచ్చరించారు. ఎన్ని కుట్రలు చేసినా మోదీ ప్రభుత్వం మహిళా బిల్లును అమలు చేసి తీరుతు ందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుప తిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు బరకం లక్ష్మీ నవీన్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండ వర్షిని నరేష్, మెరుగు మంజుల శ్రీనివాస్, ఉరవ కొండ లక్ష్మీ రాజు, వేమన పల్లి శోభ, గుర్రం మన సూర్య ,వేముల వైశాలి,జిల్లా కోశాధికారిరామలింగారెడ్డి జిల్లా ఆఫీ సు ఇన్చార్జి బాగయ్య, వంతడుపుల సుధాకర్ పాల్గొన్నారు.

# బహుజన నాయకుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



బలగం, బోయినిపల్లి;
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల రామన్నపేట గ్రామ మాజీ సర్పంచ్,బహుజన సమాజ్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి కన్నం రఘు, శనివారం రోజున అనారోగ్యంతో చనిపోగా, వారి పార్థివ దేహానికి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన చొప్పదండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్స్ సభ్యులు మహమ్మద్ అజ్జు, బి.ఆర్.ఎస్ నాయకులు కమల్ గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సభలను హోరెత్తించిన 'తెలంగాణ సత్తెమ్మ' ఇక లేరు

● మృత్యువుతో పోరాడి.. పుత్రశోకంతో అలిసి.. అనంతలోకాలకు వెళ్లిన ఉద్యమమ్మ..

● ఉద్యమ ప్రస్థానంలో చెరగని ముద్ర..కేటీఆర్‌పై అంతులేని మమకారం..







బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :
తెలంగాణ మలిదశ ఉద్యమ గొంతుక, నికార్సైన ఉద్యమ కారిణి జిందం సత్తెమ్మ ఇక లేరు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న ఆమె, కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను తన గొంతులో నింపుకుని, గులాబీ జెండాను భుజాన వేసుకుని ఊరూరా తిరిగిన సత్తెమ్మ మరణం రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులలో తీవ్ర విషాదాన్ని నింపింది. తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన సత్తెమ్మకు తెలంగాణ రాష్ట్రం అన్నా, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ అన్నా ప్రాణం. 2009లో కేటీఆర్ రాజకీయ రంగప్రవేశం చేసిన నాటి నుండ వెంటే నీడలా నడిచారు. కేటీఆర్ ఎక్కడ సభ నిర్వహించినా, అక్కడ సత్తెమ్మ గొంతు వినిపించాల్సిందే. ఆమె కేవలం ఒక కార్యకర్తగానే కాకుండా, కేటీఆర్‌ను తన సొంత బిడ్డలా భావించి ఎనలేని ప్రేమను కురిపించేది,అందుకే పార్టీ శ్రేణు లన్నీ ఆమెను ప్రేమగా 'తెలంగాణ సత్తెమ్మ' అని పిలుచు కునేవారు.మధ్యమానేరు ప్రాజెక్టు కారణంగా చీర్లవంచ ముంపునకు గురైనప్పుడు సత్తెమ్మ నిరాశ్రయురాలయ్యారు. తన అభిమాన నేత కేటీఆర్ సత్తెమ్మ కష్టాన్ని గుర్తించి, రగుడులో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయించి అండగా నిలిచారు. అయితే, విధి వైపరీత్యం వెంటాడింది. ఇటీవల తన కుమారుడు అకాల మరణం చెందడంతో సత్తెమ్మ మానసిక వేదనకు గురయ్యారు. కుమారుడి మరణం మిగిల్చిన తీరని శోకం ఆమె ఆరోగ్యాన్ని క్షీణింప జేసింది. అనారోగ్యం తీవ్రతరం కావడంతో కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సత్యమ్మ కన్నుమూశారు. తెలంగాణ ఉద్యమ సభల్లో ఉత్సాహంగా కనిపించే సత్తెమ్మ ఇక లేరన్న వార్త ఉద్యమకారులను కలిచివేస్తోంది. తన నినాదాలతో సభలను హోరెత్తించిన ఆ గొంతు మూగబోవడంతో సిరిసిల్ల ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## పాడె మోసి నివాళులర్పించిన కేటీఆర్.

తెలంగాణ సత్తెమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వేములవాడ మండలం అగ్ర హారం శివారులోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో సత్తెమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన కేటీఆర్, అంతిమ యాత్రలో పాల్గొని స్వయంగా పాడె మోసినారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో సత్తెమ్మ పోషించిన పాత్ర చిరస్మరణీయమని,ఉద్యమ సమయంలో వయసుతో నిమిత్తం లేకుండా ప్రతిరోజూ పాల్గొంటూ, "జై తెలంగాణ" నినాదమే ఊపిరిగా జీవించినది అని,స్వరాష్ట్ర సాధన కోసం సత్తెమ్మ కనబరిచిన అంకితభావం మరియు ఆమె చేసిన పోరాటం నేటి తరానికి నిరంతరం స్ఫూర్తినిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ అంతిమ యాత్రలో వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహ రావు, మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ, మరియు రాష్ట్ర నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం..



## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


బలగంటీవీ, వేములవాడ :
రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అడిషనల్ కలెక్టర్ నగేష్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులు ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం వరి ధాన్యానికి గ్రేడ్–ఏ రకానికి రు. 2389, సాధారణ రకానికి రు. 2369 మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లు పండించే రైతులకు అదనంగా రు. 500 బోనస్ అందిస్తూ ప్రభుత్వం వారి కష్టానికి తగిన ప్రతిఫలం అందిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు పెద్ద పీట వేస్తూ, గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో రుణమాఫీని అమలు చేశామని అన్నారు. వేసవిలో పంటలు ఎండిపోకుండా ఉండేందుకు రుద్రంగి, నాగారం చెరువులకు మూడుసార్లు ఎల్లంపల్లి నీటిని విడుదల చేశామని, దీనివల్ల వేలాది ఎకరాల పంటకు ప్రాణవాయువు లభించిందని తెలిపారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు మరియు మేలైన వంగడాలను ప్రభుత్వం సకాలంలో అందిస్తోందని అన్నారు. రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యం అమ్ముకుని మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలనే సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఒకవేళ ధాన్యం నిల్వకు ఇబ్బంది కలిగితే జిల్లా కేంద్రంలోని గోదాములను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు.రైతును రాజు చేయాలనే సంకల్పంతో ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారని, అదే స్ఫూర్తితో నేడు తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మిల్లర్లు ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికా రులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# నిరీక్షణకు తెర : నెరవేరిన సొంత ఇంటి కల



బలగం టీవీ, గంభీరావుపేట :
దశాబ్దాల కాలంగా సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లోనే మగ్గిపోతున్న పేదల కలలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమనికి హన్మాండ్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పంపిన సారె, చీరలను పర్ష హన్మాండ్లు లబ్ధిదారులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం హన్మాండ్లు మాట్లాడుతూ, గత ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించిందని,ఒక్కఇల్లు కూడా మంజూరు చేయకపోవడం వల్ల సామాన్యులు అనేక అవస్థలు పడ్డారనిఅన్నారు. లబ్ధిదారులు కారేవిజయ, రాజేందర్లు గత30ఏళ్లుగా అద్దె ఇంట్లోనే నివసిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని అన్నారు. కేవలం ఏడాది లోపే ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని నేడు గృహప్రవేశం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 30 ఏళ్ల నిరుపేదల స్వంత ఇంటి కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దిద్ది నవీన్, అల్లే రాజయ్య, దిడ్డి సతీష్, దిడ్డి బాలరాజు, ముడికే దేవ చంద్రం, ముడికె దేవయ్య, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# స్తంభంపల్లిలో వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ



## పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బలగం టీవీ,బోయినిపల్లి:
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో గ్రామ దేవత శ్రీ పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మరియు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు, ఘన స్వాగతం పలకగా, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లా డుతూ గ్రామ దేవత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, స్తంభంపల్లి గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# తెలంగాణ జాగృతిలోకి చేరికలు




బలగం టీవీ, గంభీరావుపేట :
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నుండి తెలంగాణ జాగృతి విభాగంలోకి భారీగా చేరికలు చోటుచేసుకున్నాయి. ఆదివారం జాగృతి నాయకులు కూర సురేష్ పటేల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుండి పలువురు కీలక నాయ కులు, మహిళా కార్యకర్తలు హైదరాబాదులోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో జాగృతిలో చేరారు. విరికి కవిత జాగృతి పార్టీ కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ లో చేరిన వారిలో గంభీరావుపేటమాజీ రైతు సంఘం అధ్యక్షులు పల్లె బాలయ్యతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యామన్న గారి పాపారావు, వెంకయ్య గారి శివమాల, కొట్టే లక్ష్మి, వెంకయ్య గారి వాణి, శివరాత్రి స్వరూప, వెంకయ్య గారి పల్లవి, కాల్వ రేఖ, సుశీల, అంజవ్వ, అనిత, లక్ష్మి, రేఖ, ఉషవ్వ తదితరులు ఉన్నారు. .ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా ఉపాధ్యక్షులు వర్ధ సతీష్ కుమార్, జాగృతి నాయకులు ఎర్ర నర్సయ్య, రంగారావు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు

balagamtv100@gmail.com

# పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



బలగం, బోయినిపల్లి
రాష్ట్రంలోనే చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కరీంనగర్ డీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరెంలో శ్రీ కొండ పోచమ్మ తల్లి ఆలయానికి రూ.50 లక్షలతో వేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ: తాను ఎమ్మెల్యేగా గెలవాలని మొక్కానని, పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో తాను గెలిచానని అన్నారు. అప్పుడు ఇచ్చిన హామీ మేరకు తాను ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నానని, ఇంకా ఏంపని కావాలన్న తాను చేస్తానని హామీ ఇచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్ లు అందజేశారు. పలువురు ఆయా సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. అంతకుముందు కొదురుపా కలో బల్క్ మిల్క్, అంగన్వాడీ భవనాలకు, బస్టాండ్, పైప్ లైన్ నిర్మాణానికి, వారసంత పనులకు భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్ట్ పనులు వేగవంతం చేయాలి

- ఎయిర్‌పోర్ట్ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష



హైదరాబాద్, ఏప్రిల్ 19:
తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుని వెళ్లాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ క్రమంలో వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసిందని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ల నిర్మాణం వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన భూ సేకరణ, సాంకేతిక అనుమతులు, మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఎయిర్‌పోర్ట్ అధారిటీ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజ్ కిషోర్, ఏవియేషన్ డైరెక్టర్ భరత్‌రెడ్డి తదితరులతో కలిసి వరంగల్ , ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తెలంగాణ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఎయిర్ పోర్ట్‌లపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ పనులను త్వరితగతిన ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సుమారు 953 ఎకరాల భూమిని సేకరించి కేంద్రానికి అప్పగించిందని తెలిపారు. వీలైనంత త్వరలో శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. అలాగే ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని డిఫెన్స్ (రక్షణ శాఖ) సివిల్ ఏవియేషన్ (పౌర విమానయాన శాఖ) , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాయని ఇందుకు సంబంధించి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతంలో ప్రతిపాదించిన స్థలం విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ తెలిపిన నేపథ్యంలో దీనిపై మరింత లోతైన అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలపై ఒక నివేదిక రూపొందించాలని సూచించారు.

# ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జనగణన చేయాలి



- జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల,
జనగణన-2027ను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి సూచించారు. జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీ, గంభీరావు పేట, తంగళ్ళపల్లి, కోనరావుపేట, వేములవాడ రూరల్ మండలంలో ఆదివారం శిక్షణను మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో ప్రారంభమైంది. మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారు. వేసవి నేపథ్యంలో ఛార్జ్ అధికారులు తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో శిక్షణకు హాజరయ్యే వారికి భోజనం, ఇతర వసతులు సరైన విధంగా కల్పించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శిక్షణ కేంద్రాలను జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పరిశీలించారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని అధికా రులు తెలిపారు. శిక్షణను సద్వినియోగం చేసుకో వాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. శిక్షణలో జనగణన జిల్లా ఇంచార్జి తిరుపతి, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# వర్గ,సామాజిక జలిమి పోరాటాల బలోపేతమే మహమ్మద్ గౌస్‌కి నివాళి

- యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్



హైదరాబాద్, ఏప్రిల్ 19: దేశంలో ఉన్న అసమానతలను తొలగించడానికి వర్గ,సామాజిక జలిమి పోరాటాల బలోపితమే మహమ్మద్‌కి నివాళి అర్పించడమే అని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ అన్నారు. యంసిపిఐ(యు) మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్5వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్,బాగ్ లింగంపల్లి లోని ఓంకార్ భవన్ లో మహమ్మద్ గౌస్‌కి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించిన అనంతరం వనం సుధాకర్ మాట్లాడుతూ... మనదేశంలో తరతరాలుగా దోపిడి వ్యవస్థతో పాటు కుల,మత అణిచివేత అసమానతల వ్యవస్థ ఉందని అన్నారు. దోపిడి,అవినీతి రహిత భారత సమాజం ఉండే విధంగా విప్లవం సాధించాలంటే మనిషి మనిషికి అడ్డుగోడలుగా ఉన్న కుల వ్యవస్థను రూపుమాపాలని అప్పుడే సమానత్వంతో కూడిన వ్యవస్థ సాధ్యమైతుందని మహమ్మద్ గౌస్ ఆశించారని అన్నారు. అందుకు యంసిపిఐ(యు) కార్యక్రమంలో భాగంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు, సామాజిక శక్తులు ఐక్య కోసం ఆయన నిరంతరం తపించారని గుర్తు చేశారు. అలాగే వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు, అమర జీవులు కామ్రేడ్స్ మద్ది కాయల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డి (బి ఎన్) గార్ల ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తూనే భారత దేశంలో వర్గ,సామాజిక పోరాటాల బలోపేతానికి తన చివరి వరకు ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ ప్రభుత్వం అవలం బిస్తున్న మనువాద మతోన్మాద చర్యలకు, రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయాలంటే దేశంలో,రాష్ట్రంలోవర్గ,సామాజిక జలిమి పోరాటాలు బలోపేతం కావాలని అన్నారు. కామ్రేడ్ మహమ్మద్ గౌస్ గారు కూడా ఇదే ఆశించి చివరి వరకు అలుపెరగకుండా కృషి చేశారని అన్నారు. వర్గ సామాజిక జలిమి పోరాటాల బలోపేతమే మహమ్మద్ గౌస్ గారికి మనం అర్పించే ఘనమైన నివాళి అని ముగించారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కుంభం సుకన్య రాష్ట్ర కమిటీ సభ్యులు తుడుం అనిల్ కుమార్, పల్లె మురళి, తాండ్ర కళావతి, గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు ఎస్ లక్ష్మణ్ మరియు పార్టీ సభ్యులు దప్పు రాజు, ఎం నరసింహ,జి. దిలీప్, టెండూల్ తదితరులు హాజరై మహమ్మద్ గౌస్‌కి ఘనంగా నివాళులు అర్పించారు.

# కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ పనుల పరిశీలన:

- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గం పరిధిలోని మేడిపల్లి భీమారం కథలాపూర్ మండలాల రైతులకు సాగు త్రాగు నీటికి ఎంతో ఉపయోగపడే కలికోట సూరమ్మ చేరవు ప్రాజెక్ట్ పనులను జిల్లా ఇరిగేషన్ అధికారులతో కలసి రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరిశీలించి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది..

# అన్నదాతల అరిగోస పట్టదా..



- రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఫైర్
- చంద్రధనలో పంటల పరిశీలన

కడ్తాల్, ఏప్రిల్ 19 : ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలు అప్రకటిత కరెంటు కోతలతో ఎండిపోతున్నాయని, ప్రజా ప్రభుత్వానికి అన్నదాతల అరిగోస పట్టదా? అని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో ఎండిపోయిన మొక్కజొన్న, వరి పంటలను మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. వ్యవసాయానికి ఆరు గంటలు కూడా కరెంట్ ఇవ్వకపోవడంతో చేతికొచ్చిన పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొక్కజొన్నకు కనీస మద్దతు ధర ప్రకటించకపోవడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని, రైతులు పండించిన పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఏపీలో చూసిన కరెంటు కోతలు, ఎండిపోయిన పంటలు, కాలిపోయిన మోటర్లు, యూరియా కోసం క్యూలైన్లను మళ్లీ కాంగ్రెస్ పాలనలో చూస్తున్నామని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు రైతులకు, ప్రజలకు శాపంగా మారాయని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మలాశ్రీశైలంగౌడ్, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి..



- బిజెపి మండల అధ్యక్షులు పరశురాం

బలగంటీవీ, బోయినిపల్లి :
రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, వారిని ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాం ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సందర్భంగా పరశురాం మాట్లాడుతూ బోయినిపల్లి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో రైతాంగం ఈ ఏడాది పెద్ద ఎత్తున మొక్కజొన్న పంటను సాగు చేశారని తెలి పారు. అయితే పంట చేతికి వచ్చిన తరుణంలో, మార్కెట్‌లో విక్రయించేందుకు సరైన సౌకర్యాలు లేక రైతులు తీవ్రమైన ఆర్థిక ఒత్తిడికి లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం ప్రతి గింజను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బంది కలగకుండా రవాణా, నిల్వ సౌకర్యాలను సమృద్ధిగా కల్పించాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉందన్నారు. ప్రభుత్వం జాప్యం చేస్తే రైతుల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని, కాబట్టి తక్షణమే జోక్యం చేసుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించని పక్షంలో, బిజెపి మండల శాఖ తరఫున రైతాంగం పక్షాన నిలబడి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# వడ్లు కాంటా పెట్టాలని రైతుల ఆందోళన



## కామారెడ్డి జిల్లా బైరాపూర్ సొసైటీ ఆఫీస్‌కు తాళం వేసి నిరసన

బాన్సువాడ రూరల్, ఏప్రిల్ 19: ఆరబెట్టిన ధాన్యానికి కాంటా పెట్టకపోవడాన్ని నిరసిస్తూ కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం బైరాపూర్ సొసైటీ వద్ద ఆదివారం రైతులు ఆందోళన చేపట్టారు. సొసైటీ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. రోజుల తరబడి ధాన్యాన్ని ఆరబెట్టినా కాంటా పెట్టడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తూ, పక్క గ్రామాలకు వెళ్లి కాంటా పెడ్తున్నారని సొసైటీ అధికారులపై మండిపడ్డారు. సొసైటీ కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో అకాల వర్షాలు ఆందోళన కలిగిస్తున్నాయని, ఆరబెట్టిన ధాన్యం తడిసిపోతుందని వాపోయారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని కాంటా వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



బలగం టీవీ, బోయినిపల్లి :
బోయినిపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గురిజాల శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామంలో మొక్కజొన్న పండించిన రైతులను కలిసి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలు కొన్ని మండలాలకే పరిమితం కావడం వల్ల రైతులు తమ పంటను దూర ప్రాంతాలకు తరలించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ. 2400 మద్దతు ధర నిర్ణయించినప్పటికీ, స్థానికంగా కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారులు, ప్రైవేటు వ్యాపారస్తులు దీన్ని ఆసరాగా చేసుకుని కేవలం రూ. 1800లకే కొనుగోలు చేస్తున్నారని,దీనివల్ల సామాన్య రైతు భారీగా నష్టపోతున్నాడని, దళారుల దోపిడీని అరికట్టాలంటే ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని, వెంటనే అధికారులను ఆదేశించి మండల కేంద్రంలో కేంద్రం ఏర్పాటు చేయించాలని,తద్వారా రైతులకు మద్దతు ధర లభించడమే కాకుండా రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయని ,రైతు పక్షాన నిలబడి ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ఆర్టీసీ సమ్మె అనివార్యం!..

- కార్మికులతో చర్చలకు రాష్ట్ర ప్రభుత్వం విముఖత
- కార్మికులకు పలు వర్గాల మద్దతు




హైదరాబాద్, ఏప్రిల్ 19 : తెలంగాణ ఆర్టీసీలో సమ్మె కు పిలుపునిచ్చిన కార్మిక సంఘాలతో చర్చలు జరుపకుండా ప్రభుత్వం తాత్సా రం చేస్తున్నదా? చర్చలకు గేట్లు తెరిచే ఉన్నాయని చెప్తూనే సమ్మెను ప్రోత్సహిస్తున్నదా? అంటే అవునన్న సమాధాన మే వస్తున్నది. తమను ప్రభుత్వంలో విలీనం చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో సమ్మెకు వెళ్తున్న కార్మికులను సర్కార్ కనీ సం బుజ్జగించే ప్రయత్నం కూడా చేయడంలేదు. ఆర్టీసీ కార్మికులంతా సమ్మెకు వెళ్లాలనే దృఢనిశ్చయంతో ఉన్నారని ఇం టెలిజెన్స్ నుంచి సమాచారం ఉన్నా ప్ర భుత్వం తాత్సారం చేస్తున్నది. హక్కుల సాధన కోసం తప్పనిసరి పరిస్థితుల్లోనే సమ్మెకు వెళ్తున్నామని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ నేతలు చెప్తున్నారు. ఆర్టీసీ కార్మికులు 22 నుంచి సమ్మెకు వెళ్తుండటంతో 21వ తేదీ అర్ధరాత్రి నుంచే మొదటి డ్యూటీ బస్సులు ఆగిపోనున్నాయి. హక్కుల సాధన కోసం సమ్మెకు వెళ్తున్న ఆర్టీసీ కార్మికులకు పలు వర్గాల నుంచి మద్దతు లభిస్తున్నది. ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ తెలంగాణ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆదివారం యాజమాన్యానికి లేఖ రాసింది. ఆర్టీసీ కనుమరుగైతే సంస్థను నమ్ముకుని పనిచేస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు సహా అన్ని వర్గాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆ లేఖలో పేర్కొన్నది.

# వడదెబ్బతో రైతు మృతి.. ధాన్యం ఆరబోస్తుండగా ఘటన

## కామారెడ్డి జిల్లా పాల్వంచలో విషాదం



మాచారెడ్డి, ఏప్రిల్ 19 :
కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో ఓ రైతు వడదెబ్బతో మృతి చెందాడు. గ్రామానికి చెందిన చాకలి మల్లయ్య (48) తనకున్న రెండెకరాల్లో పండించిన ధాన్యాన్ని దర్గా సమీపంలో రెండు రోజులుగా ఆరబోస్తూ స్వల్ప అస్వస్థతకు గురయ్యాడు. ఆదివారం కూడా ధాన్యం ఆరబోసిన తర్వాత దగ్గరలో ఉన్న ఓ చెట్టు దగ్గరికి వెళ్లి కుప్పకూలిపోయాడు. వెంటనే స్థానిక వైద్యులు సీపీఆర్ చేసినా స్పందించకపోవడంతో ఆటోలో కామారెడ్డి ఏరియా దవాఖానకు తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్టు నిర్ధారించారు.

balagamtv100@gmail.com

(మొదటిపేజీ తరువాయి)

## హైదరాబాద్‌లో వడగండ్ల వాన ..

పడటంతో ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ వర్షం కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉరుములు, గాలులతో కూడిన వర్షాలు, వడగళ్ల వానలు సంభవిస్తున్నాయని, వచ్చే కొన్ని గంటలు కూడా ఇలాంటి పరిస్థితులు కొనసాగే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చింతల్, పద్మనగర్‌లో గాలి వాన ధాటికి వేర్లతో సహా భారీ వృక్షం కూలింది. చెట్టు దాటికి రెండు కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. పలు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. దీంతో రహదారులపైకి వాన నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

## సర్కార్‌వన్నీ బోగస్ మాటలే..

వచ్చి రైతులను అడిగి నిరూపించినా రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని తేల్చిచెప్పారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఆదివారం ఖమ్మం మమత కాలేజీ గ్రౌండ్‌లో బీఆర్ఎస్ శ్రేణులతో నిర్వహిం చిన భారీ ఆత్మీయ సమ్మేళన సభలో హరీశ్ పాల్గొన్నారు. నేతల సమక్షంలో అజయ్ బర్త్‌డే కేక్ కట్ చేశారు. అనంతరం ఆయనను అతిథులు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు 'రేవంత్ పోవాలి..కేసీఆర్ రావాలి' అని కోరుకుంటున్నారని, అందరి నోటా ఒకేమాట వినిపిస్తున్నదని చెప్పారు. రెండున్నరేండ్లుగా అన్నివర్గాలను బుకాయిస్తూ కాంగ్రెస్ పాలన కొనసాగుతున్నదని మండిపడ్డారు. రుణమాఫీ చేసేందుకు చేతకాకపోతే ప్రజలకు క్షమాపణ చెప్పాలి తప్ప అబద్ధాలు చెప్పడం ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పేవన్నీ బోగస్ మాటలని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా వరప్రదాయినిగా ఉన్న సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఏపీకి మేలు చేయడానికే సీతమ్మ సాగర్, సమ్మక్క సాగర్ పనులను రేవంత్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా నిలిపివేసిందని మండిపడ్డారు. ముగ్గురు మంత్రులు ఉండి, సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి ఉన్న ఖమ్మం జిల్లాలో మక్కలు, వడ్ల కొనుగోలు చేసే దిక్కులేకుండా పోయిందని వాపోయారు. 'జిల్లాలోని ముగ్గురు మంత్రుల్లో ఒకరు బకాసురుడు.. మరొకరు కమీషన్ల కింగ్.. ఇంకొకరికి పర్సెంటేజీల మీదే ధ్యాస' అని దుయ్యబట్టారు. వెలుగుమట్ల ఇండ్ల తొలగింపు ఘటనలో పోలీసులే కన్నీరు పెట్టుకున్నా ఈ జిల్లా మంత్రుల గుండె మాత్రం కరగలేదని వాపోయారు. వెలుగుమట్ల బాధితులుందరికీ ప్రభుత్వమే ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో ఇసుక రీచ్‌లను కాంగ్రెస్ మాఫియా అక్రమంగా ఆక్రమించుకొని గిరిజనుల కడుపు కొడుతున్నదని మండిపడ్డారు. అసెంబ్లీలో మంత్రి పొంగులేటి మైనింగ్ స్కామ్‌ను బయట పెడితే ప్రభుత్వం ఆగమాగమైందని, పొంగులేటి మైనింగ్‌పై ఫైన్ కట్టించామని సీఎం చెప్తే పొంగులేటి తనకు మైనింగే లేదని బుకాయించాడని, ఇక మైనింగ్ మంత్రి మాత్రం స్పెషల్ అనుమతుల కోసం కేంద్రానికి దరఖాస్తు చేశారని చెప్పారని, ముగ్గురు కీలక నేతలు మూడు రకాలుగా మాట్లాడటంతో ప్రజలకు విషయం పూర్తిగా అర్థమైందని చెప్పారు.

## మద్దతు ధర ప్రకటనలకే కేంద్రం పరిమితం

సోయాబీన్, పెసర తదితర పంటలపై ఉన్న 25శాతం పరిమితిని ఎత్తివేయా లని తుమ్మల ఆదివారం మరోసారి లేఖ ద్వారా కేంద్రా న్ని కోరారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న కేంద్ర ప్రభుత్వం, ఆ హామీ అమలుల్లో విఫలమైందని విమర్శించారు. తెలంగాణ లో అధికంగా ఉత్పత్తి అవుతున్న వరి సేకరణను ఏటా తగ్గించడం, దొడ్డు బి య్యం సేకరణ విషయంలోనూ మాట మార్చడంతో రైతులు తీవ్రఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. ఇప్పటికైనా పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని తుమ్మల కోరారు.

## కేసీఆర్ బయటకు వస్తుంటే కాంగ్రెస్‌లో వణుకు..

రైతుభరోసా వేస్తామని సర్కార్ ప్రకటించడం హా స్యాస్పదమన్నారు. రాష్ట్రంలో ప్రజలకు పనికివచ్చే ఏ ఒక ప్రాజెక్టు కట్టకుండానే ఈ రెండున్నరేండ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 3.5 లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం మైనారిటీలు, బడుగు బలహీన వర్గాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేసిన 5 శాతం కూడా వ్యయం చేయడం లేదని దుయ్యబట్టారు. కులగణన పూర్తిగా తప్పుల తడకగా ఉన్నదని, బడుగు, బలహీన వర్గాల గురించి తప్పుడు లెక్కలను చూపించారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు, యువత, విద్యార్థులు, మహిళలు అందరూ మోసపోయామని అనుకుంటున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని తెలుసుకున్నారని పేర్కొన్నారు. తగిన సమయంలో బుద్ధిచెప్పడానికి వారంతా సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. సోమవారం జగిత్యాలలో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

## మండుటెండలోనూ మక్క రైతు ఆందోళన..

రైతులు ససేమిరా అన్నారు. మూడు వారాలుగా రైతులు అవస్థలు పడుతున్నారని, గన్నీ బస్తాలు తక్షణం కావాలని, పరిస్థితి రోజురోజుకూ క్లిష్టంగా మారుతున్నదని ఎస్పై డీసీవోకు పరిస్థితిని వివరించారు. ప్రస్తుతం మార్కెట్‌లో 5వేల గన్నీ బస్తాలున్నాయని, మధ్యాహ్నం వరకు మరో పదివేల బస్తాలు అందించే ఏర్పాటు చేస్తానని డీసీవో హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. కాగా నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ వద్ద జాతీయ రహదారిని రైతులు దిగ్బంధించారు. దాదాపు గంటపాటు వాహనాలు నిలిచిపోయాయి. కష్టపడి పండించిన పంటను అమ్ముకొనేందుకు మండుటెండల్లో మలమల మాడుతున్నట్టు రైతులు తెలిపారు. ప్రభుత్వ పట్టింపులేని తనంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నట్టు తెలిపారు. గన్నీ బ్యాగులు, వాహనాల కిరాయి ఖర్చులు భరించి గోదాములకు మక్కలు తరలిస్తే మార్క్‌ఫెడ్ అధికారులు దిగుమతి చేసుకుంటారని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సూచిస్తున్నారని రైతులు వాపోయారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి మక్కలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం రంగాపూర్ సింగిల్‌విండో కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు నర్సింహారెడ్డి, అంకు సురేందర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు లేక మక్కజొన్న పంట కల్లాల్లో మగ్గుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు. సీఎం సొంత మండలంలో రైతులకు కష్టాలు తప్పడం లేదని అన్నారు. పంటలు సాగు చేసినప్పుడు యూరియా కష్టాలు, పంట చేతికొచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా ప్రజాపాలన అంటూ వారు ఘాటుగా ప్రశ్నించారు. రెండు, మూడురోజుల్లో మక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే సింగిల్‌విండోను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

శనివారం రాత్రి హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరుగగా, విద్యార్థి ఆత్మహత్యకు కళాశాల యాజమాన్యమే కారణమం టూ మృతుడి బంధువులు, విద్యార్థి సంఘాల నేతలు ఇబ్రహీంపట్నంలోని శ్రీఇందూ ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఆందోళనకు దిగారు. కాలేజీ ఎదుట ఆందోళన చేస్తున్నవారిపై పోలీసులు లాఠీచార్జి చేయడంతో విద్యార్థి సంఘా లు ఆగ్రహం వ్యక్తంచేశాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, మృతుడి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా, గొల్లపల్లికి చెందిన మ్యాదరి రమేశ్ ప్రైవేట్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. హైదరాబాద్‌కు వలస వచ్చి హయత్‌నగర్‌లోని రాఘవేంద్రనగర్ కాలనీలో కుటుంబంతో కలిసి నివాసముంటున్నాడు. కొడుకు ప్రణీత్ (21) ఇబ్రహీంపట్నంలోని శ్రీఇందూ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఈ ఏడాది ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకోగా రాలేదు. దీంతో రూ.95 వేలు ఫీజు సొంతంగా కట్టాలని కాలేజీ యజమాన్యం సూచించింది. ఫీజు కోసం తండ్రి స్వగ్రామానికి వెళ్లి అక్కడ బంగారం తాకట్టు పెట్టి బ్యాంక్ నుంచి రుణం తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. తెలంగాణ సమాచారం

## రేవంత్ అండతో రెవెన్యూ మంత్రి భూకబ్జాలు



కబ్జాకు గురైన 375 ఎకరాల ప్రభుత్వ భూముల్లో ఎండిన పంటలు, వ్యవసాయం కోసం ఉపయోగించిన బోర్లు, కుంటను రైతులతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం ధర్నా చేస్తున్న రైతులతో మాట్లాడారు. కాసుబాగు శివరాజు బహదూర్ భూముల కోసం కొన్నేండ్లుగా కొనసాగుతున్న పోరాటం మాములుది కాదని పేర్కొన్నారు. వైఎస్సార్ హయాంలో ఈ భూములను ప్రభుత్వ భూములుగా ప్రకటించారని ఆమె గుర్తుచేశారు. హైకోర్టు సింగిల్‌బెంచ్, డబుల్ బెంచ్ రెండూ ప్రభుత్వ భూమిలేనని చెప్పినా ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఈ కేసు నడుస్తున్నదని, వచ్చే నెల 5న ఈ కేసు ఉన్నదని చెప్పారు.

## పద్మ అవార్డు వస్తే సంతోషం..



హాస్యనటచక్రవర్తి పద్మశ్రీ రేలంగి అవార్డును నటుడు, మాజీ మంత్రి డా. బాబుమోహన్ అందుకున్నారు. 41ఏండ్ల నటజీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగు ఫిల్మ్ టెలివిజన్ వెల్ఫేర్ ఫార్మ్ అండ్ భారత్ కల్చరల్ అకాడమీ సంస్థ ఆయనకు ఈ అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాతల మండలి కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, నాగబాల సురేశ్, నటుడు రాంకీ, 30ఇయర్స్ పృథ్వీరాజ్ తదితరులు అతిథులుగా పాల్గొని తెలుగు సినిమాకు బాబుమోహన్ చేసిన సేవలను కొనియాడారు. జఊఎ ఢ రాశీఝశ్రీ +బఊఎవంఆయనతో తమ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. బాబుమోహన్ మాట్లాడుతూ 'రేలంగి అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది. ఈ 41ఏండ్ల నట జీవితంలో నన్ను పోత్సహించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నాను. అవార్డుల కంటే ప్రజల ఆశీస్సులే గొప్ప దీవెన. ఇక 'పద్మ' అవార్డు వస్తే సంతోషం. రాకపోయినా ఫర్వాలేదు' అని బాబుమోహన్ అన్నారు.

## ఆ విషయంలో కఠినంగా ఉంటున్నా..



దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవడం, స్టార్‌డమ్ ఉండగానే నాలుగు డబ్బులు వెనకేసుకొని సెటిల్ అయిపోవడం హీరోయిన్లకు పరిపాటే. కానీ మృణాళ్‌ఠాకూర్ మాత్రం అందుకు భిన్నంగా ఆలోచిస్తున్నది. స్టార్ హీరో సినిమా అయినా సరే.. పారితోషికం భారీగా ముట్టజెబుతామన్నాసరే.. పాత్ర నచ్చకపోతే 'నో' చెప్పేస్తానని నిర్మొహమాటంగా చెప్పేసింది మృణాళ్‌ఠాకూర్. 'నటికి సంతృప్తి అవసరం. 'సీతారామం'లో సీతామహాలక్ష్మి పాత్ర, 'హాయ్ నాన్న'లో యష్ణ పాత్ర నా కెరీర్‌కి ఓ గౌరవాన్ని కట్టబెట్టాయి. ఏమాత్రం ప్రాధాన్యత లేని కమర్షియల్ రోల్స్ చేసి ఆ గౌరవాన్ని పోగొట్టుకోలేను. అందుకే కథలు వినే విషయంలో కాస్తంత కఠినంగానే ఉంటున్నా. డబ్బుకోసమో, లేక పెద్ద సంస్థ అనో కళ్లు మూసుకొని సంతకం చేయట్లేదు. కథలో లోతు, పాత్రలో బలం ఉందనిపిస్తేనే 'ఓకే' చెబుతున్నా. రీసెంట్‌గా వచ్చిన 'డెకాయిట్' సినిమాలోని పాత్రను కూడా ప్రాధాన్యతను బట్టే 'ఎస్' చెప్పాను. అనుకున్నట్టే ఆ పాత్రకు మంచి స్పందన వస్తున్నది' అంటూ ఆనందం వ్యక్తం చేసింది మృణాళ్‌ఠాకూర్.

## నా మాటలను వక్రీకరించారు..


### నేను హిందూ వ్యతిరేకిని కాదు: ప్రకాశ్ రాజ్



ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ రామాయణం, హిందూ ధర్మంపై చేసిన వ్యాఖ్యలు వివాదంగా మారిన సంగతి తెలిసిందే. తాజాగా తాను చేసిన వ్యాఖ్యలపై క్లారిటీ నిచ్చాడు ప్రకాశ్‌రాజ్. ఇటీవల జరిగిన ఒక సాహితీ కార్యక్రమంలో తాను చేసిన ప్రసంగంపై సోషల్ మీడియా వేదికగా ఆయన మాట్లాడుతూ.. తన మాటలను కొందరు కావాలనే వక్రీకరించారని, పూర్తి ప్రసంగాన్ని పరిగణ నలోకి తీసుకోకుండా కేవలం కొన్ని భాగాన్ని మాత్రమే తీసుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తానేదో శ్రీరాముడిని తప్పుగా మా ట్లాడానని, హిందువుల మనో భావాలను గాయపరిచానంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. అన్ని ధర్మాలను గౌరవించే తనకు ఎవరినీ తక్కువ చేసే ఉద్దేశం లేదని, తాను అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనే కొందరు రాజకీయ నాయకులు తనపై 'హిందూ వ్యతిరేకి' అనే ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్నారని ప్రకాశ్ రాజ్ మండిపడ్డారు. సమాజంలోని లోపాలను ప్రశ్నించే తన గొంతును నొక్కేందుకే ఈ విధమైన తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం తాను పొలం పనుల్లో బిజీగా ఉన్నానని ఈ పని అయ్యాక మీ వద్దకు వస్తానంటూ చెప్పుకొచ్చాడు.

## ఆధ్యాత్మిక కలయిక..

**'వాల్మీకి రామాయణం' కోసం జతకట్టిన ఇళయరాజా!**




భారతీయ సంగీత శిఖరం, మాస్ట్రో ఇళయరాజా మరో అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. బాలీవుడ్ నుంచి ప్రతిష్టాత్మక 'వాల్మీకి రామాయణం' రాబోతుండగా ఈ చిత్రానికి ఆయన సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఇదొక ఆధ్యాత్మిక కలయిక.. సంగీతం ఇప్పుడు ఒక నైవేద్యం అంటూ చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. భావనా తల్వార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, వాల్మీకి మహర్షి రచించిన అసలు సిసలు రామాయణ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించనుంది. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రానికి ఇళయరాజా తన సంగీతంతో ప్రాణం పోయనున్నారు. విజువల్స్ మరియు సంగీతం పరంగా అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం 2026 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## ఎన్టీఆర్ బర్త్‌డేకు భారీ సర్‌ప్రైజ్‌లు...

### నాలుగు క్రేజీ ప్రాజెక్ట్‌ల అప్‌డేట్స్‌కు రంగం సిద్ధం



నందమూరి అభిమానులకు ఈ సారి మే 20 నిజంగా పండగరోజుగా మారబోతోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా టాలీవుడ్‌లో మునుపెన్నడూ లేని విధంగా భారీ అప్‌డేట్స్‌ను విడుదల చేయడానికి మేకర్స్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఒక్క సినిమా కాదు, ఏకంగా నాలుగు ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లకు సంబంధించిన ప్రకటనలు రావొచ్చని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. మొదటిగా అందరి దృష్టి ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాపై ఉంది. ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పవర్‌ఫుల్ టైటిల్ ఖరారు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ విజయాల తర్వాత ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్‌ను ఎలా చూపిస్తారో అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్‌ను బర్త్‌డే రోజున విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇక దేవర సినిమాకు సీక్వెల్‌గా రాబోతున్న 'దేవర 2'పై కూడా క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. దర్శకుడు కొరటాల శివ ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తి చేశారని సమాచారం. అయితే షూటింగ్ ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఎన్టీఆర్ షెడ్యూల్ ఎలా ఉండబోతుంది అనే విషయాలపై బర్త్‌డే రోజున అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఎన్టీఆర్ కాంబినేషన్ కూడా మరోసారి వార్తల్లో నిలుస్తోంది. 'అరవింద సమేత' తర్వాత ఈ కాంబోలో రాబోయే చిత్రానికి 'గాడ్ ఆఫ్ వార్' అనే టైటిల్ వినిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్‌ను త్వరలోనే సెట్స్‌పైకి తీసుకెళ్లే ఆలోచనలో ఉన్నారని, ఈ సినిమాపై కూడా మే 20న అప్డేట్ వచ్చే అవకాశాలు ఉన్నాయని సమాచారం. ఇక కోలీవుడ్ స్టార్ దర్శకుడు వెట్రిమారన్‌తో ఎన్టీఆర్ సినిమా గురించి కూడా గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది.

## ఒప్పందం చేసుకోకుంటే భారీ దాడులు

(మొదటిపేజీ తరువాయి)



సహేతుకమైనదిగా అభివర్ణిం చిన ఒప్పందాన్ని అంగీకరించ డానికి కనుక విఫలమైతే ఇరాన్ మౌలిక సదుపాయాలు లక్ష్యంగా భారీ దాడులు చేస్తామని హెచ్చరించారు. హెర్మూజ్ జలసంధిలో అంతర్జాతీయ నౌకలపై కాల్పులకు పాల్పడటం ద్వారా ఇరాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ఆయన ఆరోపించారు. పూర్తిగా తెరిచిన హెర్మూజ్ జలసంధిని కొన్ని గంటలకే మూసివేస్తున్నట్టు ఇరాన్ చేసిన ప్రకటనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎగతాళి చేశారు. ఈ విషయంలో ఇరాన్ కొంచెం తెలివిగా వ్యవహరించిందని, అయితే ఆ చర్యతో అమెరికాను బ్లాక్‌మెయిల్ చేయలేరని అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్‌ను ప్రశంసలతో ముంచెత్తాడు. సంఘర్షణల సమయంలో కొన్ని దేశాలు తమ నిజస్వరూపాన్ని బయటపెట్టాయన్నారు. కానీ, ఇజ్రాయెల్ మాత్రం వాటిలా కాకుండా అన్ని సమయాల్లో తమ వెంట నిలిచిందన్నారు. ఇజ్రాయెలీలు చాలా ధైర్యవంతులు, విధేయులు, తెలివైనవారని ప్రశంసలు కురిపించారు. యుద్ధంలో ఆ దేశం గట్టిగా పోరాడుతున్నదని, ఎలా గెలువాలో దానికి తెలుసునని అన్నారు. పశ్చిమాసియా సంక్షోభం ఎనిమిదో వారంలోకి చేరుకున్నా ఇరాన్ లొంగే పరిస్థితి కనపడకపోవడంతో అమెరికా మరో వ్యూహాన్ని తెరపైకి తెచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా ఇరాన్ వాణిజ్య నౌకలు, చమురు ట్యాంకర్లు ఎక్కడున్నా సీజ్ చేయాలని వ్యూహం పన్నుతున్నది. ఇప్పటికే ఇరాన్ నౌకాశ్రయాలను దిగ్బంధించిన అగ్రరాజ్యం.. దాని జల రవాణా వ్యవస్థను కూడా దెబ్బ తీసేందుకు చకచకా వ్యూహాలు పన్నుతున్నది. పశ్చిమాసియా సంక్షోభం నివారణకు జరుగుతున్న శాంతి ప్రయత్నాలకు అమెరికా అడ్డగింత ఇలాగే కొనసాగితే హెర్మూజ్‌ను ఇరాన్ మూసివేసినట్టుగానే యెమెన్‌లోని బాబ్ అల్ మాండెబ్ జలసంధిని తామూ మూసివేస్తామని హౌతీ గ్రూప్ సీనియర్ అధికారి ఒకరు ఆదివారం ట్రంప్‌ను హెచ్చరించారు. 'బాబ్ అల్ మాండెబ్ జలసంధిని మూసివేయాలని కనుక నిర్ణయించుకుంటే అప్పుడు మానవాళి, కనిపించని అదృశ్య శక్తులు కూడా దానిని తెరువడానికి పూర్తిగా శక్తిహీనులవుతారు. కాబట్టి శాంతికి ఆటంకం కలిగించే విధానాలను యూఎస్ ముగించాలి' అని హుస్సేన్ అల్-ఎజ్జీ ఒక ప్రకటనలో కోరారు. అంతర్జాతీయ సరుకు రవాణాకు హెర్మూజ్, అల్ మండేబ్ కీలకం. వాటిని మూసివేస్తే ఇంధన సంక్షోభం మరింత పెరిగే అవకాశం ఉంది.

## ఉక్రెయిన్‌లో దుండగుడి కాల్పులు..



ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో పోలీసులకు, దుండగుడికి మధ్య కాల్పులు జరిగాయి. కానీ, పోలీసులు జరిపిన కాల్పుల్లో దుండగుడు మరణించాడు. అనంతరం పోలీసులు బంధీలను విడిపించారు. ఈ ఘటనలో గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇక, కాల్పులకు పాల్పడిన దుండగుడి గురించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. అలాగే, ఈ కాల్పుల ఘటనకు కారణాలు కూడా తెలియలేదు. దీనిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరుపుతున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు.

## రైతు బీమాకు మంగళం

(మొదటిపేజీ తరువాయి)

ఆన్‌లైన్ చేసి త్వరగా ప్రక్రియ పూర్తి చేసే పరిస్థితులు ఉండేవి. ఎల్ఐసీ అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ వారం, పది రోజుల్లో రైతు కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లో బీమా డబ్బులు జమయ్యేలా బీఆర్ఎస్ ప్రభుత్వంలో పర్యవేక్షణ ఉండేది. ఇప్పుడు ఆ పథకంపై ఎలాంటి పర్యవేక్షణ లేకుండా పోయింది. రైతు మరణిస్తే మూడు, నాలుగు నెలలకు కూడా బీమా సాయం అందకపోవడంతో బాధిత కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కాంగ్రెస్ వచ్చాక వికారాబాద్ జిల్లావ్యాప్తంగా 1,895 మంది రైతులు వివిధ కారణాలతో చనిపోయగా, వీరిలో 1,692 మంది కుటుంబాలకు బీమా సాయం అందడంలో జాప్యం జరిగింది. మరో 203 మంది రైతు కుటుంబాలు నాలుగైదు నెలలుగా బీమా సాయం కోసం ఎదురుచూస్తున్నాయి. రైతు డెత్ సర్టిఫికెట్, నామినీ వివరాలన్నింటితో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసినా బీమా సాయం జమయ్యేందుకు మూడు, నాలుగు నెలలు పడుతున్నట్టు స్వయంగా అధికారులే చెప్తున్నారు. రైతు బీమా పథకంపై ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడం వల్లే బీమా సాయం అందడంలో ఆలస్యమవుతున్నదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.